క్లుప్తంగా

సర్వీస్ క్రమబద్ధీకరించాలని వినతి



స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైమ్ వృత్తి విద్య అధ్యాపకులను, ల్యాబ్ అసిస్టెంట్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణంలో స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద స్పీకర్ తమ్మినేని సీతారాంను గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లాలని స్పీకర్‌ను విన్నవించారు. తాము 30 ఏళ్లకు పైబడి బోధన, బోధనేతర సిబ్బందిగా సేవలు అందిస్తున్నామన్నామన్నారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15 లీటర్ల సారా పట్టివేత

పాతపట్నం: ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి నుంచి 15 లీటర్ల నాటు సారాను అక్రమంగా తీసుకువస్తుండగా పట్టుకుని, ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ టి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. సారవకోట మండలం గొపాలపురం గ్రామానికి చెందిన వ్యక్తి నడుచుకుంటూ సారా తీసుకువస్తుండగా పాతపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుబడినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొండచిలువ హతం



హతమైన కొండ చిలువ

సరుబుజ్జిలి: మండలంలోని మూలసవలాపురంలో కొండచిలువను గ్రామస్తులు హతమార్చారు. వర్షాలు తీవ్రంగా కురవడంతో ఎగువ నుంచి వరద గ్రామం వరకు వచ్చింది. సుమారు 8 అడుగుల కొండచిలువ గురువారం ఇళ్లల్లోకి చొరబడింది. కొండచిలువను తరిమేసేందుకు గ్రామస్తులు ప్రయత్నించారు. ఓ ఇంట్లో సామానుల కింద ఉండిపోవడంతో కర్రలతో బయటకు లాగి హతమార్చారు.

సీసీ కెమెరాల వితరణ

సారవకోట: మండలంలోని కిడిమి ప్రాథమికోన్నత పాఠశాలకు అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న రావాడా యోగేశ్వరరావు సీసీ కెమెరాలు అందించారు. ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, సర్పంచ్ రొక్కం చిరంజీవి, ఎంఈఓ భూదేవి గురువారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. తన కుమార్తె రావాడ జ్ఞానవి జ్ఞాపకార్థం రూ.25 వేలు విలువల గల సీసీ కెమెరాలను అందజేసినట్లు యోగేశ్వరరావు తెలిపారు. హెచ్ఎం సీహెచ్ మాధవి, పంచాయతీ కార్యదర్శి టి.జ్యోతి ఉన్నారు.

అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి



కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్ప్ సంస్థ డైరెక్టర్ సన్యాసిరావు

బూర్జ: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పెద్దపేట ఆర్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు అన్నారు. మండలంలోని పెద్దపేట ఆర్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో గురువారం అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా దేశానికి పలు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. సంస్థ సీఈఓ బెండి శంకరరావు, సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్.ఎన్.పేట: మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో.. మన పరిసరాలను అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కాశీప్రసాద్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జేసీ ఎస్ కన్వీనర్ పెనుమజ్జి విష్ణుమూర్తి, ఈఓపీఆర్డీ జి.శ్యామలాదేవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, నగదు అందజేత



నిత్యావసర సరుకులు, నగదు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: మండలంలోని గురండి గ్రామానికి చెందిన కలగాటి మిన్నారావు దంపతులకు భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు, రూ.5వేల నగదు గురువారం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మిన్నారావు ఇంటి మట్టిగోడ కూలిపోవడంతో వృద్ధ దంపతులు ఇబ్బంది పడుతున్నారు. వీరికి పిల్లలు లేరు. పలువురు దాతలు అందజేసిన విరాళలను మిన్నారావుకు ట్రస్టు సభ్యులు అందజేశారు.

అన్నదాత ఆందోళన

- నీటమునిగిన పంట పొలాలు
- తంపర భూముల్లో నిలిచిన వరద నీరు

గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడం వల్ల లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీటమునిగాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి పాతపట్నం, నరసన్నపేట, ఆమదాలవలస నియోజకవర్గాల్లోని లోతట్టు, తంపర పొలాల్లో వరదనీరు చేరింది. వరి వెదలు, ఆకు మడులు నీటిలోనే ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లు నుంచి వరదనీరు ప్రవహించడటంతో కొతకు గుర్రై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంట పొలాలను వ్యసాయ అధికారులు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస రూరల్: కొత్తవలస వద్ద నీటమునిగిన వరి పొలాలు



సరుబుజ్జిలి: బుడ్డివలస వద్ద వర్షం నీటిలో వరి పొలాలు



పొందూరు: సింగూరులో నీటిలో మునిగిన పంట పొలాలను చూపిస్తున్న రైతులు



పోలాకి: ప్రియాగ్రహారం వద్ద సముద్రాన్ని తలపిస్తున్న తంపర భూములు



నరసన్నపేట: సదగాం-ఉర్లాం గ్రామాల మధ్య నీట మునిగిన వరి వెద పొలాలు

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి..



గొట్టిపల్లి అండర్ పాసేజ్ వద్ద చేరిన వర్షం నీటిని పరిశీలిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటలో పలు వీధుల్లో ఉన్న వర్షం నీటిని వీలున్నంత తొందరగా తరలించాలని అధికారులకు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి సూచించారు. గురువారం కృష్ణచైతన్య స్థానిక సర్పంచ్ బూరల్లి శంకర్, ప్రజాప్రతినిధులతో కలిసి మారుతీ నగర్, గొట్టిపల్లి తదితర వీధులను పరిశీలించారు. జాతీయ రహదారిపై గొట్టిపల్లి అండర్ పాసేజ్ వద్ద నీరు అధికంగా చేరడాన్ని పరిశీలించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఈఓ సింహాంద్రి నాయయుడుకు ఆదేశించారు. వెంటనే సర్పంచ్ శంకర్ పనులు ప్రారంభించారు. గొట్టిపల్లి వద్ద నీటిని జేసీబీ సాయంతో తరలించేందుకు చర్యలు చేపట్టారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, గొట్టిపలి సర్పంచ్ అవ్వ రవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్‌భాస్కర్, వీఆర్వో అప్పలనాయుడు తదితరులున్నారు.



ఎల్.ఎన్.పేట: తురకపేట వద్ద గల కడపలవానిగెడ్డ ముంపును పరిశీలిస్తున్న ఏఓ లతశ్రీ



పొందూరు: తాడివలస జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం రాత్రి బెంచీలపై పడిన శ్లాబ్ పెచ్చులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తోటవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరులో అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. తోటవాడ గ్రామానికి రూ.కోటి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు మంజూరు చేయటం జరిగిందన్నారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల సచివాలయ కన్వీనర్ల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, ఎంపీడీఓ ఎం రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో సంతోషం..

పాతపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలోని పాతపట్నం-2 గ్రామ సచివాలయం పరిధిలోని గణేష్ నగర్, ప్రశాంత్ నగర్, దుర్గమ్మకాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు అందించిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత సచివాలయ సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు తెలియజేయాలన్నారు. గణేష్ నగర్‌లో డ్రైనేజీని నిర్మించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. డ్రైనేజీ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, వైస్ ఎంపీపీ ప్రదీప్, పార్టీ నాయకులు బి.నారాయణమూర్తి, గేదెల సూర్యం, పనుకు మోహన్, జి.రామారావు, నల్లి జగదీశ్వరరావు, కర్రి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

జగనన్న సురక్షతో సత్వర సేవలు



సారవకోట: చీడిపూడిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ మేలు కలుగుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కిడిమి, చీడిపూడి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు.

మండలంలో ఈ కార్యక్రమం ముగిసిందని ఎంపీడీఓ విశ్వేశ్వరరావు తెలిపారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, పార్టీ నాయకులు నిక్కు కృష్ణారావు, రొక్కం శ్రీనివాసరావు, నక్క తులసీదాస్, బోర శ్రీరామమూర్తి, మెండ వైకుంఠరావు, ఆర్.పాపారావు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జలుమూరు: జగనన్న సురక్షతో ప్రభుత్వం ఉచితంగా సేవలు అందజేస్తుందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. అంధవరం, పర్లాం సచివాలయాలలో జగనన్న రక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: మండలంలోని భరణికోట గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి టి.భవానీ శంకర్ హాజరయ్యారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలు ఎటువంటి రుసుము లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. స్థానిక సర్పంచ్ నీలమ్మ, ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ దువ్వాడ బాల రాజు, ఎంపీడీఓ చంద్రకుమారి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



జలుమూరు: పర్లాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య



మెళియాపుట్టి: భరణికోటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

విద్యకు అధిక ప్రాధాన్యం

సారవకోట: ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. మండలంలోని చీడిపూడి ప్రాథమిక పాఠశాలలో రెండో సెమిస్టర్ పుస్తకాలను విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను అందజేస్తున్నామన్నారు. డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హెచ్ఎం పాటోజు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిక్కు కృష్ణారావు, దుంగ గోపి, నిక్కు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన



నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న డీవీఈఓ ప్రకాశరావు

సరుబుజ్జిలి: నాడు-నేడు పాఠశాల భవనాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (ఇంటర్) కోట ప్రకాశరావు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు గురువారం పరిశీలించారు. మరుగుదొడ్లు, మైనర్, మేజర్ మరమ్మతులు వేగంగా పూర్తిచేసినందుకు ప్రిన్సిపాల్ ఆర్.భూషణరావును అభినందించారు. అడ్మిషన్లు 30 శాతం పెరగడం చాలా సంతోషమన్నారు. ఈ పరిశీలనలో ఎన్ఎస్ఎస్ పీఓ దుగ్గివలస రాం ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు ఆదేశాలు ధిక్కరణ

- కాకర్ల చెరువులో విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి..



చెరువులో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు

జలుమూరు: చిన్నదూగం పంచాయతీ పరిధి సర్వే నంబర్ 48, 59లలో గల కాకర్ల చెరువులో ఆక్రమణలతోపాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది డీవీ రావు తెలిపారు. ఈ మేరకు గరువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆక్రమణలు తొలగించి చెరువును పునరుద్ధరించాలని గరీబ్ గైడ్ స్వచ్ఛంద సంస్థ 2020లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిందన్నారు. చెరువులో ఆక్రమణలు తొలగించి పూర్వస్థితికి తేవాలని 2022లో జిల్లా కలెక్టర్‌కు ఆదేశించిందన్నారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.2.04 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో కాకర్ల చెరువులో స్థానిక సర్పంచ్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్‌జీటీలో మెమో దాఖలు చేస్తామన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

- అభివృద్ధి పనులను ప్రారంభించిన స్పీకర్ తమ్మినేని సీతారం



షళంత్రిలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిస్తోందని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. షళంత్రి గ్రామ సచివాలయంతోపాటు, సరుబుజ్జిలి, షళంత్రి గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన తాగునీటి కుళాయిలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ వైపు దేశం మొత్తం చూస్తూ.. వాటి అమలుకు అధ్యయన కమిటీలు వేయడం గొప్పవిషయమనిన్నారు. ప్రజాసంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తున్న సీఎం జన్‌కు బాసటగా నిలవాలని కోరారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, షళంత్రి, సరుబుజ్జిలి సర్పంచ్‌లు బత్తిని వరలక్ష్మి, బొడ్డేపల్లి చాందిని, మండల సచివాలయాల కన్వీనర్ అత్తులూరి రవికాంత్, పున్నపురెడ్డి తవిటినాయుడు, అదపాక గౌరినాయుడు, బొడ్డేపల్లి హరి, ఇల్లాకుల సూర్యప్రకాశ్, ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్ పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లలో సదుపాయాల కల్పన

- రూ.5.79 కోట్లతో తాగునీటి సౌకర్యం
- రూ.6.41 కోట్లతో కనీస వసతుల ఏర్పాటు..
- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: పేదలను ఓ ఇంటి వారిని చేయాలనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్న లే అవుట్లలలో కనీస సదుపాయాలు కల్పించేందుకు ప్రధాన్యం ఇవ్వాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం గృహనిర్మాణశాఖ ఇంజినీరింగ్ అధికారులతో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని జగనన్న లేఅవుట్లపై సమీక్ష చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో 3,163 లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేలా 87 లే అవుట్లు వేశారన్నారు. వీటిలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు రూ.579.32 లక్షల నిధులు విడుదలయ్యాయని, ఇప్పటి వరకు 10 లే అవుట్లలో తాగునీటి సదుపాయం కల్పించే పనులు పూర్తయ్యాయని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కనీస సదుపాయాలు కల్పించేందుకు రూ.641.45 లక్షల నిధులు విడుదల కాగా.. ఆయా పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గానికి 2,835 పీఎంఏవై కాలనీ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. 2019కి ముందు పెండింగ్‌లో (చంద్రబాబు చెల్లించకుండా) ఉన్న 2,755 మంది లబ్ధిదారులకు జియో ట్యాగింగ్ పూర్తిచేయటం జరిగిందన్నారు. వారికి కూడా త్వరలోనే బిల్లులు చెల్లించటం జరుగుతుందన్నారు. బాలాజీ నగర్ లే అవుట్‌కు రహదారి సౌకర్యం కల్పించాలని గృహనిర్మాణ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

పరామర్శ..



జలుమూరు: జగన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మెళియాపుట్టి: జగదీశ్వరరావును పరామర్శిస్తున్న మామిడి శ్రీకాంత్

జలుమూరు: మండలంలోని సైరిగాం పంచాయతీ పరిధి లింగంన్నాయుడుపేటలో సచివాలయ మండల కన్వీనర్ ధర్మాన జగన్ పిన తండ్రి జగదీశ్వరరావు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నరస్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, పైడి విఠలరావు తదితరులున్నారు.

మెళియాపుట్టి: మండలంలోని పలు కుటుంబాలను తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మామిడి శ్రీకాంత్ గురువారం పరామర్శించారు. సిరియాఖండి గ్రామ పంచాయతీ ఉపాధి క్షేత్ర సహాయకుడు జగదీశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో మాకనాపల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. సుందరాడ, దుర్బలాపురం గ్రామాలలో పర్యటించి పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను పరామర్శించారు. దుర్బలాపురంలో రైతులతో మాట్లాడారు. వైస్ ఎంపీపీ ఆదినాయుడు ఉన్నారు.

ఆక్రమణల అడ్డగింత



ప్రభుత్వ స్థలంలో పెట్టిన హెచ్చరిక బోర్డు

నరసన్నపేట: నరసన్నపేటకు చెందిన ఓ వ్యాపారి కరగాం-కంబకాయ రోడ్డులోని ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు వేసి అమ్మకాలకు ప్రయత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. నారాయణవలస రెవెన్యూ పరిధిలోని 65వ సర్వే నంబర్‌లో 10 సెంట్లు ఆక్రమణ చేసి, ఆయన స్థలంతోపాటు రియల్ ఎస్టేట్ ప్లాట్లు వేసి అమ్మకాలకు యత్నించారు. ఇక్కడ సెంట్ రూ.3 లక్షలు పలుకుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారితో స్థానికంగా ఉన్న వీఆర్వో కుమ్మక్కయ్యారనే ఆరోణలు వస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎ.సింహాచలం వెంటనే స్పందించి, సచివాలయ సర్వేయర్ రామచంద్రరావుకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి మార్కింగ్ ఇచ్చి, హెచ్చరిక బోర్డు పెట్టించారు.